



శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

పతివ్రతా శతకం









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050016434


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

పతివ్రతాశతకము.

ప్రధాన రాజపోషకులు.

మహారాజరాజశ్రీ

శ్రీ శ్రీ శ్రీ

రాణి భూదేవమ్మారావుగారు,

మీర్జాపురం ఎస్టేటు,

నూజవీడు,

కృష్ణాజిల్లా.

శ్రీరస్తు.

పతివ్రతాశతకము.

కవిత్రయభారతము.

ఆదిపర్వము—చతుర్థాశ్వాసము.

—• కణ్వమహర్షి శకుంతలతో చెప్పిన పద్యము. •—

ఆ. ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను
పెద్దకాలమునికి తద్దతగదు
పతులకడనయునికి సతులకు ధర్మువు
సతులకేడుగడయుఁ బతులచూవె. 1

ఆరణ్యపర్వము—పంచమాశ్వాసము.

మార్కండేయుఁడు ధర్మజునకుఁ బతివ్రతా
—• మాహాత్మ్యంబు సెప్పుట. •—

ఉ. ఆమెలనాఁగభర్త గమనాఁకటఁదూలుచువచ్చె వచ్చి సం
దోయజనేత్ర సంభ్రమముతోఁ దగుపీఠమువెట్టి పాద్యముం
బాయక మజ్జనక్రియయు భక్తినొనర్చి ప్రియోక్తులొప్పఁగా
నాయనఁ బ్రీతుఁజేసె రుచిరాన్నరసంబులనింతిచెచ్చెరన్. 2

గీ. పతియచూవె నాపాలికిఁ బరమదైవ
మేను వాఙ్మనఃక్రియలఁ దద్ధితము యెపుడుఁ
గోరి యొనరింతు దీని మిగులఁగనొంచు
ధర్మవులుగాన నెందును దలఁచిచూచి. 3

—◆ద్రౌపది సత్యభామకుఁ బతివ్రతాధర్మంబులుసెప్పుట.◆—

చ. అలయక మంత్రతంత్ర వివిధౌషధభంగులఁజేసియెంతయున్
వలతురునాథులంటమగు వాకముబేలతనంబు దానమున్
గలిగిన ప్రేమయుంబొలియు గానియొకంచును సిద్ధిఁబొందద
ప్పొలఁతుకతోడిమన్కి యహిపొత్తుగఁజూచువిభుండెఱింగినన్. 4

చ. మగువయొనర్చువశ్యవిధి మందులుమాకులునొంచుచందమై
మగనికిఁదెచ్చురోగములు మూసకమూకజడాదిభావముల్
మొగినొనరించు నద్దురితముల్ దనచేసినచేఁతలై తుదిన్
జగమునకెక్కునిందయును సద్గతిహానియువచ్చు నింతికిన్. 5

క. కావునఁ బతులకునెప్పుడుఁ
గావింపందగదు కపటకర్మంబులు ద
ద్భావమెఱిఁగి యనువర్తిని
యై వనితచరింప సదియయగు నెల్లవియున్. 6

సీ. పతులాత్మనొండొక్క పడఁతులఁగలసిన
నలుగనెయ్యెడల నహంకరింప
మదముఁ బ్రమాదంబుమాని వారికిఁజిత్త
మేకముఖంబుగ నెల్లప్రొద్దు

భక్తిసేయుదుఁ బూపుఁ బలుకును గోర్కియు
స్నేహంబు వింతగాఁ జేయనెపుడు
సమరగంధర్వ యక్షాదులందైనను
బురుషు నన్యునిఁ దృణంబుగఁ దలంతు

గీ. స్నాన భోజనశయనాది సంప్రయోగ
మర్థిఁ బతులకు మున్నెందు నాచరింపఁ
బతులువచ్చిన నాసనపాద్య విధుల
భక్తితో నేనకావింతుఁ బనుపనొరుల. 7

చ. తగియెడువేళలందు నియతంబుగ మజ్జనభోజనక్రియల్
దగనొడఁగూర్తు భర్తలకు ధాన్యధనంబులురిత్తమై వ్యయం
బగుటకునోర్వనెప్పుడు గృహస్థలభాండవిశోధనంబు లి
మ్ముగనొకనాఁడునేమఱుఁ బ్రమోదముసల్పుదుబంధుకోటికిన్. 8

క. పలుమాఱుందలవాకిట
మెలఁగుటయుసతీజనైక నింద్రతకలహం
బుల కలయుటసగు పలుకులఁ
బెలుచనగుటనాకుఁగాని పెంపినుగువా. 9

క. పతులిచ్చమెయిఁ బ్రవాస
స్థితులైనం బుష్పగంధదీప్తాభరణ
ప్రతతిధరియింపఁ దగ్గక
మతినగుచుఁ దదాగమంబ మదిఁగాంక్షింతున్. 10

ఉ. అత్తకుభక్తిగల్గి మదినాయమసెప్పినమాడ్కి జీవికా
వృత్తములావహింతు గురువిప్రజనాతిథిపూజనంబు ల
త్యుత్తమభక్తినేన తగనోపియొనర్తు ప్రియంబుదాల్మియు౯
మెత్తఁదనంబుసన్మతియు మేలుగఁదాల్తు సమస్తభంగుల౯.

క. పతిమనసు నాఁచికొనియెడు
చతురోపాయంబునీకుఁ జపలాక్షిసుని
శ్చితమతిఁ జెప్పెద వినుమా
హితమును ధర్మాన్వితము సుశీలంబగుగా౯. 12

చ. పతిఁగడవఁగ దైవతము భామలకెందునులేదు ప్రీతుఁడై
పతిగరుణించెనేని గలభాషిణిభాసుర భూషణాంబరా
న్వితధనధాన్యగౌరవము విశ్రుతసంతతియు౯ యశంబు స
ద్గతియునుగల్గునొండుమెయిఁగల్గునెయిన్ని తెఱంగులారయ౯ 13

ఆ. కరము దుఃఖపడినఁగాని యొక్కింత సౌ
ఖ్యంబు ధర్మగతియుఁ గలుగ దెందుఁ
జూడుమబల భర్తృశుశ్రూషఫలము సం
తత శుభంబుగలదు ధర్మవాదవు. 14

క. కావున నిత్యము సమ్య
గ్భావము ప్రేమంబు వెరవు భక్తియుఁ బ్రియముం
గావింపుము నీప్రియునెడ
భావముఁదానెఱిఁగి భర్త బాగుగమరగు౯. 15

మ. వనజాక్షుండుగడంగి నీదగు గృహద్వారంబు సేరంగ వ
చ్చినసంగావిని లెమ్ము సంభ్రమముతోఁ జెన్నొందుసభ్యాంతరం
బునకున్ వచ్చిన నాసనాదికరణంబుల్ దీర్పఁ దత్పూజనం
బునియోగించితినంచునుండక ప్రియంబుల్ సేయుమీపొందగున్

చ. తివిరి మురారి నీకుఁ గనుఁదీపుగఁ జెప్పిన పల్కు గల్గినం
గువలయనేత్ర నీమనసు గూడినవారికినైన నెప్పుఁ జె
ప్పవలదు దానవొండొక నెపంబుపతంతు రెత్తెంగి గేని నీ
సవతులు కృష్ణుబుద్ధి విరసంబగు నీదెసఁ దత్ప్రయుక్తిచేన్. 17

చ. పతికినునుంగులైన తగుబంధులమిత్రుల భోజనాది స
త్కృతములనాదరించుచు సకృత్రిమ భక్తిని యుక్తిసంతతో
త్థితమతివై చరింపుము తదీయహితేతరవృత్తులైన వా
రతినభవత్సుహృజ్జనములైననుగైకొనకుండుమెప్పుడున్. 18

క. వినుప్రద్యుమ్నాది భవ
త్తనయులనెడనైన నేకతంబున నేకా
సనమున నుండుట దూష్యం
బనియెఱుఁగుము సతులచరిత లతిదుష్కరముల్. 19

క. కులవతులును సతులును ని
ర్మలమతులును నైనయట్టి మగువలతోడం
జెలిమి యొనరించునది దు
ర్విలసితవనితాభియుక్తి విడువుము తరుణీ! 20

అనుశాసనికపర్వము—పంచమాశ్వాసము.

-పార్వతి శివునకుఁ బతివ్రతాధర్మంబుల తెఱఁగెఱిఁగించుట.-

సీ. ఋతుమతిగాక శుద్ధతయుఁ గల్గినయింతి
కన్య దత్పరిణయ కరణమునకు
నొడయులువిను తల్లియును దండ్రియును దండ్రి
తోఁబుట్టి నతఁడు మాతులుఁడు సోద
రుండును యోగ్యవరునిఁ జూచివారిలో
నెవ్వరైనను బ్రీతి నిచ్చువారు
పతియంతనుండియుఁ బ్రభువు దానికినట్లు
గావున నాతండ దైవమనుచు

గీ. వతనియుతమూఁది దేవతాపితృసమర్చ
నములు నతిథిపూజనము సన్మతిసమాచ
రించుచును బతిహితము పాటించినపుడు
సతిపతివ్రత యిహపర సౌఖ్యమహిత. 21

క. లలనయిలువాడి నాథుఁడు
వలచిన చవివంటకములు వండియిడి తనుం
గలయఁ దలంచిన మెయికొని
తొలమిం గైసేసిహృదయ మీవలయుశివా. 22

తే. పనులయెడ మాఱుపలుకక యనవధానుఁ
డైన పతిఁదలఁపించి ధర్మార్థకలిత
కృతులు నడపుచు సవతిగల్గినను బోరి
తంబులేకొక్కటైయున్కి దగవు సతికి. 23

క. సవతాలికిఁ బతివలచిన
నవ్వుఁగాకని యతని యిచ్ఛకనురూపముగాఁ
దివిరినడచు సతి దైవము
శివయది దగునెల్ల జనముచేమ్రొక్కుఁగొనన్. 24

క. తనచేతికినిచ్చిన వ
స్తునికాయము నిల్లురువున చొప్పనమగుడం
గొనవచ్చి భార్యపతి డె
మ్మనినప్పుడ యిచ్చుటొప్పున కపటవృత్తిన్. 25

క. పతిదనకునేమియిచ్చిన
నతిముదమునఁ బొందసలయు నాత్మజుఁడైనన్
పతిఁగొంకక యేకాంత
స్థితినేకాసనతనున్కి సెట్ట ప్రమదకున్. 26

క. ధని యధనుఁడు రూపసి యొ
ప్పనివాఁడవివేకి మూఢభావుఁడ రోగుం
డనుగత రోగుఁడనక యం
గనపతిఁ బాటింపవలయుఁ గామధ్వంసీ. 27

క. బలిభిక్షము గడపకిడ
స్థలియును దేవపితృ పూజనంబుల కాలం
బులఁ బతిశుభమందుటఁ ద
త్ఫలఁబుగాఁగోరు టొప్పిదముసతికిశివా. 28

క. గతిపతియచు వెవ్వ భార్యకు
సతనిఁగడచినట్టి సత్పరాయణము గృహ
యుతకలదే కావునఁ దా
నతనికి భక్తియగుటిచ్చు నఖిలశుభంబుల్. 29

పార్వతి శివునకుఁ బతివ్రతకనర్హంబులగు ధర్మంబులఁ దెలుపుట.

సీ. పరమేశయాసురి పైశాచి రాక్షసి
యనుపేర్లుగలన ధర్మాంగనలను
వ్యభిచార తత్పరత్వంబువారికెల్ల
గలదసురాంశజ కౌర్యనిరత
దనయిచ్చఁబాలియించు ధనధాన్యములుదల
హృదయభోగపరాత్మ యీర్ష్యగలదు
పైశాచికోధన భర్తృపుత్రులయందు
నిస్నేహ గృహకార్య నిపుణగాదు
గీ. కలహశీల రాక్షసి సుఖకంబులేదు
బొంకువల్కు నెప్పుడు నిద్రవోవుచీత
లజ్జయుండదు నాథుకులంబువారి
దురితమొందించిపోమరు నరకమునకు. 30

ఆ. ఎఱుకఁగలిగి పిడపనేనియుఁ బతిభక్తి
గలిగి ధర్మమోపి చలిపి శాంతి
గలిగియున్న మున్నుగల పాపములువాసి
పురుషుతోడ దివికిఁ బోవఁగంద్రు. 31

ఆ. అట్లుగాక పతులయంతియ సమయంబు
నందుఁ జింతఁదక్కయును మరణము
సేసికేని సుగతిసిద్ధించుఁ బతిసమే
తంబుగాఁగ సన్నితంబినులకు. 32

క. ద్విజభామినికి సధర్మము
ప్రజఁగాంచినపిదప నయ్యపత్యము కోకో
ద్విజతయుఁ బతిభక్తియునై
త్యజించియును మరణనియతియగుట మహేశా. 33

తే. భర్తచేతనియోగింపఁ బడక సతికి
నెద్దియునుజేయగాదగ దెద్దియైన
భర్తచేత నియోగింపఁబడినదాని
జేయుష్టునికి దోషంబనిచెప్పె మనువు. 34

రుక్మాంగద చరిత్రము.

ప్రౌఢకవి, మల్లనార్యప్రణీతము.

సంధ్యావళి మోహినీకాంతకు పతివ్రతా ధర్మములు చెప్పుట.

చతుర్థాశ్వాసము.

క. పతిభక్తితోడఁ జరిపెడు
వ్రతములు వలదనెడునట్టి వనితలుగలరే!
పతిమాట కడుగుదప్పక
సతులకు ననుకూలబుద్ధిఁ జరియింపఁదగుఁ. 35

సీ. తలఁపులో నాత్మేశు దైవంబుమాఱుగా
దరలాక్షి యనురక్తిఁ దలఁపవలయు
విభుఁడుసెప్పినమాట వేదమాత్రంబుగా
నెలఁత నెమ్మనమున నిలుపవలయు
నధిపతినియమించినది నిజవ్రతముగా
జలరుహాయతనేత్ర సలుపవలయుఁ
జెలువుఁడాదరణనిచ్చిన పదార్థము పవి
వేలుగా నాత్మ భావింపవలయు
గీ. వలయుఁబ్రియమునఁ జెనిమిటివంకవారిఁ
బ్రాణబంధులుగాఁజూడ భామినులకు
వలవ దధిపతి పగవారివలన మైత్రి
సేయ నెన్నండుజూడ రాజీవముఖికి. 36

సీ. అభ్యంగనముచేసి యాత్మేశు నుష్ణోద
కములఁ దీర్ధంబార్పగానువలయుఁ
బతిచిత్తమెఱిఁగి యేర్పడఁ గూడుఁగూరలు
వేళతోఁ బతికిని కావింపవలయు
వివిధపక్వాన్నముల్ వేఱ్వేఱ వడ్డించి
ప్రియునకు భుజియింపఁ బెట్టవలయుఁ
దద్భుక్తశేషమై తనరు నుచ్ఛిష్టాన్న
మింపుతోఁ దాను నారగింపవలయు

గీ. శయ్యవిడలించి పైచీరె చక్కఁబఱచి
పురుషుఁ బవళింపఁజేసి తాంబూలమొసఁగి
యూరువులనుంచి పాదంబులొత్తియొత్తి
పిదప నిద్రింపఁదగు జంద్రబింబముఖికి. 37

సీ. మందెమేలములైన మాటలాడఁగరాదు
యెదురుమంచముపూని యెక్కరాదు
మొదల వెట్టక వీసము వ్రయింపఁగరాదు
కోపించె ననిమదిఁ గుందరాదు
సొమ్ము వెట్టఁడటంచు సొలసిపల్కఁగరాదు
చెలువుఁగైకొని కాని కలయరాదు
సంభోగమునఁగాని చనవు చూపఁగరాదు
కులటతో సంసర్గఁ గూడరాదు

గీ. తెల్లవారినపిదప నిద్రింపరాదు
కుడువరాదధిపతికిముఁ గూడఁగూర
యన్య పురుషులతో హాస్యమాడరాదు
మఱపుతోనైన యొకనాఁడు మానినులకు. 38

చ. వ్రతములుసల్పవల్వ దుపవాసములంగృశియింపవల్దు సం
తతమును దీర్థసేవలకుఁ దాజనవల్వదు దేవతార్చనల్
ప్రతిభనొనర్పఁగావలదు పంకరుహాయత చారునేత్రికిన్
పతినిజభక్తిఁదావిడిచి పామరియై నరకంబునన్ బడున్. 39

గీ. కనకశైలంబు తలయంపిగా శయించి
చిదిపి దాలేరఁబోయిన చెవులుగాదె
యిహపరములిచ్చు పతిభక్తి నెడలియతివ
యొందువిధమున మోక్షంబునొందఁజనుట. 40

క. పతిలేమినొందినప్పుడు
నతిశయరోగములడస్ని నప్పుడును జరా
న్వితుఁడైనయపుడు బాయక
సతికింబతిసేవ భక్తిఁ జలుపఁగవలయున్. 41

సీ. పుష్పగంధికిఁగల్ప భూజంబుపతిభక్తి
సుదతికిఁ బ్రియుపూజ శోభనంబు
ధవళలోచనకుఁ జింతామణి పతిభక్తి
యింతికిఁ బతిసేవ యిష్టసిద్ధి

సితపద్మముఖికి సంజీవని పతిభక్తి
సతికి నాథునికూర్మి జన్మఫలము
మానినీమణికి నిదానంబు పతిభక్తి
భార్యకుఁ బతిదయ పసిఁడిమూట

గీ. కావున మృగాక్షి పతిభక్తి కలిమిఁజేసి
యమర గంధర్వ సిద్ధ విద్యాధరోర
గాంబుజాస్యలకంటె నత్యంతమహిమ
నూర్జితైశ్వర్య శుభముల నొందునెపుడు. 42

చ. పెనిమిటియన్యకామినులఁ బ్రీతిపరించిన నాత్మలోపలన్
గినుకవహింపరాదు సతికిన్ బతికిన్ బ్రియమైనయట్లుగా
వనితచరింపఁగావలయు వల్లభుఁడల్క వహించియుండినన్
దనపతిశయ్యచేరు వనుదాఁదగుభూస్థలిఁబవ్వళింపఁగన్. 43

మ. పరదేశంబువిభుండుచన్నపిదపన్ బ్రాణేశురాకన్ నిరం
తరమున్ గోరుచు మేనువాసి చెవులన్నక్రాకులున్ జేతులం
సొరదింగాజులు నల్లపూసలరుతన్ జూపట్టుచుండంగ సుం
దరియక్షింతలబొట్టునుంబసపుమోదంబొప్పఁదాల్పందగున్.

సీ. కామినీమణికి మంగళసూత్రమే చాలు
శృంగారములకెల్లఁ జెలువొనర్ప
ధవళలోచనకు నైదువతనంబే చాలు
వైభవంబునకెల్ల వన్నెవెట్ట

నంబుజానసకుఁ బుణ్యస్త్రీలతన మెచాలు
రాజసంబులకెల్లఁ దేజమొసఁగ
సతికినాథుఁడు దృఢస్థితినుండుటమెచాలు
భాగ్యలక్ష్ములకెల్లఁ బ్రభయొసర్ప

గీ. నెన్నిజన్మంబులందుఁ బద్మేక్షణలకుఁ
బతిహితంబునకంటె శోభనముగలదె
ఇహపరములిచ్చు హృదయేశు మహిమదెలియ
కధిపుతోవాదులుడువఁగా నర్హమగునె. 45

క. ధవుఁడుగలయన్నిదినములు
ధవళాక్షికి భోగభాగ్య ధర్మవులొసరుఁ
ధవుఁడెడలినపిమ్మట సతి
శవమేటికి దానిరూప సంపదగరిమల్. 46

మత్తకోకిల.
కావునన్ దరళాయతాక్షీ మగండెదైవము నాథునిన్
గావరంబున ధిక్కరించినఁ గల్మషంబుననొందురా
జీవలోచన వాదులాడకచేయనిమ్ము వ్రతమ్ము ధా
త్రీవరుం బ్రమదంబెలర్ప మదింజలంబుత్యజింపుమా. 47

కాశీఖండము.

శ్రీనాథప్రణీతము.

ద్వితీయాశ్వాసము.

—బృహస్పతి లోపాముద్రకు బతివ్రతాధర్మములు చెప్పుట.—

సీ. ప్రాణేశుఁ డారగింపక భుజింపవు భర్త
నిద్రింపకయున్న నిద్రవోవు
నాథుండు మేలుకొనకమున్న మేల్కాంతు
కై సేయకెన్నఁడు గవయవధిపు
ధవుఁడు ప్రోషితుఁడైన నలతిఁ వాడియుండుదు
పతికిఁ జెప్పఁడు మాఱుపలుకవీవు
పురుషునికిని సల్పమునకు సంతోషింతు
మొగమెత్తనేరవు మగనియెదుర
గీ. జెఱఁగుమాసిన మూన్నాళ్లు సిగ్గుతోడఁ
బతివిలోకనమార్గంబు పరిహరించి
సవితుఁడుదయింప నాల్నాళ్ళజలకమాడి
చూడవెవ్వారి బురుషుని జూచికాని. 48

మ. పసపుం గుంకుమ కజ్జలంబునును గూర్పాసంబు తాం
[బూలముల్
గుసుమంబుల్ కబరీభరంబు చెవియాకుల్ మంగళాలంకృతుల్
విసువోక్కుంతయు లేక తాల్పవలయున్ వీనిన్ సదాకాలము
న్నసిచక్కంగబ్రియుండువర్ధిలుటకై నాళీకపత్రాక్షికిన్. 49

గీ. రజకితోడనుదాసితో శ్రవణితోడ
విధవతో నాథుతోరాయు వెలదితోడ
జెడిపెతో జాలబోరాము సేయదనదు
ప్రాణసంకటములను బుణ్యాంగనలకు. 50

సీ. పతిపిల్వఁబంచిన పనియేమిఁయనివచ్చి
చెప్పిన యుడిగంబు సేయవలయు
భర్తయానతిలేక ప్రకృతిబంధునకైన
నేపదార్థంబును నీగిపెట్ట
జీవితేశ్వరుఁడుడించిన యోగిరంబులు
గుత్ససేయక భుక్తి గొనుటతగవు
సుఖసుప్తుఁడగునిజేశు ప్రబోధమొనరింపఁ
గా దనుష్ఠాన భంగములదప్ప

గీ. నొంటి నెచ్చోటికరుగుట యుక్తిగాదు
తనువుగట్టక నీళ్ళాడఁదగవుగాదు
కడపమీఁదను మఱి సన్నికంటిమీఁద
జక్కిమీఁదను గూర్చుండ జాడగాదు. 51

క. నాగరికత్వము వాచా
ప్రాగల్భ్యముజూపఁజనదు పతిముందట సం
భోగక్రీడావిభవో
ద్యోగంబులఁదక్క సతికి నుత్పలనయనా. 52

క. ఇదిధర్మంబిది యీలువ
యిదివ్రతమిది సద్వివేక మిదియాచారం
బిది దేవపూజ యధిపతి
యుదితం బాలంబుసేయకుండుటపతికిన్. 53

క. కాంతుఁడు సంతోషించిన
సంతోషింపంగవలయు సతికతఁడాత్మన్
సంతాపించిన పట్టున
సంతాపింపంగవలయు జలజేక్షణకున్. 54

సీ. చీఁకటితప్పుచేసిన సరోరుహనేత్ర
గూబయై వసియించుఁ గోటరమున
వింతవాఁగటాక్ష వీక్షణంబునఁజూచు
గిసలయోష్ఠి వహించుఁ గీల్కన్ను
మగఁడుదన్నొత్తిన మార్మొత్తునలివేణి
వ్యాఘ్రియై జనియించు వనములోనఁ
జిరితిండితినవారి మొఱగి యాహారించు
నతివసూకరజాతియందుఁబుట్టు

గీ. నధిపుఁగోపించి హుంకారమాచరించు
పడఁతి మూఁగవు సవతిసౌభాగ్యలక్ష్మిఁ
జూడఁజాలక మదిలోన నూయసేయు
భామ దుర్భగయగు నన్య భవములందు. 55

ఉ. దూరముపోయి యెండబడి దూపిలివచ్చిన ప్రాణనాథునిన్
ద్వారకవాటగేహళులదాఁక నెదుర్కొని తీర్థమార్చి యా
హారము పెట్టి వీడ్యము సమర్పణచేసి విహారశయ్యపై
నూరువులొత్తి చిత్తమునకుబ్బొనరించుట ధర్మమింతికిన్. 56

గీ. తగవుపాటించి యల్పంబు దండ్రియిచ్చు
నల్పమల్పంబు భ్రాతయు నాత్మజుండు
ప్రార్థితంబైన ధనమునల్పముగ నిచ్చు
ప్రాణనాథునిసరియె యేబంధువులును. 57

గీ. ఔర్వశిఖికంటె శిఖికంటె సర్యుకంటె
బిసుగుకంటెను దీవ్రమై బిసుసుచూపు
నాత్మఁదప్పఁగఁదలఁచు దురాత్మకులకు
నహహ! పతిదేవతాప్రభావాతిశయము. 58

గీ. తండ్రివంశంబునందేను తరములకును
తల్లివంశంబునందేను తరములకును
ధవునివంశంబునందేను తరములకును
శాశ్వత స్వర్గసౌఖ్యమీఁజాలుసాధ్వి. 59

శ్రీనాథకృత శృంగార నైషధము.

మ. గురువన్నన్ ధనమన్నఁ బుణ్యమనినన్ గోత్రియంబన్న దే
వరయన్నన్ మనమన్నఁదుష్టియనినన్ వాత్సల్యమన్నన్ నిజే
శ్వరుఁడన్నన్ బరమోపకారమనినన్ సర్వంబునన్నందలో
దరినీకున్ నిషధాధినాథుఁడసుమీ తథ్యంబుగాఁ జెప్పితిన్. 60

సీ. పాటించికొలుపుము భవనదైవతముల
సవతులఁగొనియాడు సఖులవోలె
నారాధనముసేయు మత్తమామలనెప్డుఁ
బరిజనంబులమీఁదఁ గరుణగలుగు
మలుగకుకోపించినపుడు నాథునెదుట
మదిలోననుబ్బకు మన్ననలకుఁ
వోపికోడండ్రతోఁగూడిమాడిచరింపు
దాసీజనముఁబ్రోవు తల్లికరణి

గీ. బ్రాహ్మణులయందు గురులందు బంధులందు
భక్తి విశ్వాస సౌహార్దపరత నెరపు
భవ్యపతిదేవతాచార పరమపుణ్య
ధర్మమే మఱకుండుము మీతల్లి కాన. 61

భాస్కర రామాయణము.

— అనసూయ సీతకు పతివ్రతాధర్మములు చెప్పుట. —

గీ. ఒక్కమిన్నసతోనున్న నొల్లకున్నఁ
గరము నెయ్యుఁడై యున్నను గాకయున్న
మగఁడు ప్రియతముఁడనియుండు మానవతికి
నెల్లలోక సుఖంబులు నెమరువచ్చు. 62

క. నడవడి యొప్పకయుండినఁ
గడునిర్ధనుఁడయిన పతియె గతియునువిను మె
క్కుడు బంధుండును బ్రియుడుం
బడఁతులకుం బరమగురుఁడుఁ బరదేవతయున్. 63

గీ. ఇంతి శీలదోషంబుల నిట్టిపతికి
సతినలెవ్వరు ప్రతికూలలయిచరింతు
రమ్మహాపాపవతులు దుర్యశమునొంది
కూలికాంతు రధోలోక ఘోరగతుల. 64

క. పతిపరిచర్యాపరిణత
గతిలోకము మేలుకీడు గనియుండు పతి
వ్రతలునినుఁబోని గుణవతు
లతులిత సుఖకీర్తు లెందునందుదురబలా. 65

ఉ. నాపుడుబల్కి కింబతియ నమ్మినబంధుడు నిష్టదైవముం
గావివరించి మజ్జననిగారవమారగ మున్నుసెప్పె నా
కీవిధమత్తగారు గృపయేర్పడ నానతియిచ్చిరిప్పు మీా
చేవినిధన్యనైతి విలసిల్లెమనంబు మహాతపస్విని. 66

ఉ. సత్యములైనజన్నములు నూఱునువేమఱుసేసినందవ
స్సత్యశమక్షమాది గుణసంపదతోడవనైకవాసులై
నిత్యసమాధియోగమున నిల్చినవారికిఁబొందవచ్చునే
పత్యనుకూలలైన కులపాలికలందెడు పుణ్యలోకముల్. 67

చ. పతియెడ రెండులేక కులభామలు తారతఁజెట్టిఁడైన స
న్మతిఁ జరియించుటొప్పునని సంగమనీయచరిత్రుఁడుం గృపా
న్వితుఁడు జితేంద్రియుండు సతినిర్మలధర్మయుతుండు సూనృతో
ర్జితుఁడును రాముఁడీరఘువరేణ్యుని నేగతిఁ గొల్చుటొప్పదే? 68

క. గుణవతి సావిత్రియు స
త్ప్రిణుతయరుంధతియు ధర్మపరిణత యారో
హిణియుఁ గనుట పతిశుశ్రూ
షణముననకదా సదాయశస్సౌఖ్యంబుల్. 69

మార్కండేయపురాణము.

— అనసూయ కౌశికపత్నికి బతివ్రతామహిమ చెప్పుట. —

క. పతిశుశ్రూషణముననే
నతులఫలప్రాప్తనైతి నభిమతఫలముల్
పతిశుశ్రూషానియతిని
సతతము బడయంగవచ్చు సతులకుసాధ్వీ! 70

మ. వ్రతముల్మంత్రజపోపవాసములు తీర్థస్నానముల్యజ్ఞ దా
నతపఃకర్మములాచరించుచును నానాభంగులన్నిత్యము
న్నతియాయాసహిష్ణుడై కడఁగి సంపాదించుపుణ్యంబులో
పతిశుశ్రూషలఁగైకొనున్మతియుఁ దానాఁబాలుధర్మస్థితిన్. 71

గీ. స్త్రీజనంబుల కుపవాసతీర్థదాన
దేవపూజావ్రతాదుల తెరువువలదు
పతిసమారాధనవ్రత పరతఁ జేసి
సుగతి వారికిఁ దంగేటిజన్ను సుమ్ము. 72

నందిమల్లయ్య ఘంటసింగయ్యకృత వరాహపురాణము.

సీ. అత్తమామలు సెప్పినట్లు సేయుము గాని
యెదిరి మారుత్తరమీకుమమ్మ
వలయు వేళలఁ బెద్దవారు పంపక యెంతి
పనికిఁ బోనిండ్లకు జనకుమమ్మ
సకలబంధులకుఁ బూసలలోనిదారంబు
వలె సరాగంబున మెలఁగుమమ్మ
తోడికోడండ్రు సంతులను బట్టినచోట
నుదరక తాలిమినుండుమమ్మ

గీ. మానసంబున ధర్మమేమఱకుమమ్మ
నుతికెక్కిన నీసరిసతులలోన
వాసిగనుమమ్మ కులశీలవర్తనములు
కొంచె పఱపకమమ్మ విచారించుమమ్మ! 73

క. కసరకుమీ కోపించిన
విసువకుమీ సేవచేయు వేళల నీగుల్
గొసరకుమీ నీపాళికి
బిసరుహముఖి! యేమగడయు బెనిమిటిసుమ్మీ. 74

శకుంతలాపరిణయము.

పిల్లలమఱ్ఱి పినవీరభద్ర కవికృతం.

సీ. జీవితేశ్వరుఁ బాసి చిరకాల వసతిగాఁ
బుట్టినింట నెయున్కి బుద్ధిగాదు
పొరుగిండ్ల నిరుగిండ్లఁ బొద్దుపోకలనైనఁ
బలుమాఱు నరుగుట పాటికాదు
దాసీజనముతోడఁ దఱచుగాఁ గూడి త్ర
స్తరిమాటలాడుట తగవుగాదు
తనకెంత యాప్తులైనను నన్యపురుష సం
సర్గంబుఁ జేయుట జాడగాదు
గీ. జనకగృహములనైనను మనసువఱపి
కూరనారకుఁ బంపుట గుణముకాదు
హాస్యకథలందు గీతివాద్యములయందుఁ
బ్రీతి నెరపుట మగనాలి రీతిగాదు. 75

సీ. జలకమాహారంబు శయనసౌఖ్యము భర్త
కంటెను మున్నుగాఁ గాదుసేయ
విభుఁ డారగించిన వెనుక తద్భాజనం
బునఁ జేయ నర్హంబు భోజనంబు
ప్రియుఁడల్గి తనుజేరఁ బిల్వకుండిన భూమి
నింపుతో మతిఁ బవ్వళించుటొరవు
వ్రతములు దేవతార్చనలు కాంతుఁడు సమ్మ
తింపక చేత యొంతేనికలుష

గీ. మత్ప్రియంబులు చేసిన నధిపుమీఁదఁ
జిన్నఁబోవక మది సంతసింపవలయు
మంచిదైనను పాపిష్ఠమనసురాని
పనులుమానుట భద్రంబు వనితలకును. 76

శా. ఏభంగిన్ శుచియౌదునో పతిమనంబేభంగి రంజింతునో
యేభంగిన్ గులకీర్తిదాఁగలుగునో యేభంగివర్తింతునో
యేభంగిన్ మతిరాక యుండగలదో యేణాక్షులందంచు నా
యాభంగిన్ మతినుంచుచుండఁదగుఁబుణ్యస్త్రీకి నెక్కాలమున్ 77

సీ. జలమాడి మడుగువస్త్రముగట్టి కైచేసి
కొనికాని కవదుఁబోఁజనదు ప్రియుని
మునుపు మేల్కొని భర్త మోముఁగన్గొనికాని
కాఁగాదు వీక్షింపఁగానితరులఁ
గడపమీఁదను సన్నెకెలుమీఁద రోలుమీఁ
దనునికి విభునికిఁ దఱుఁగుయశము
తడికాళ్ళతో పీడు దలతోడఁ గర్ణప
త్రములతో నిద్రపుణ్యంబుదఱుఁగు

గీ. సందెతలయుంటుకొనుట వస్త్రంబులేక
మజ్జనముచేఁత విడియాకు మట్టగించి
తాల్చుటయునిలుగేలను దలపుఁబుకుట
భర్తగలభామినులకశుభప్రదములు. 78

క. వ్రతములు నుపవాసంబులు
మఱియుఁ బనిరర్థకములు మానవతులకున్
బ్రతివాసరంబు సేవల
పతిభక్తియచాలు నిహము పరముఘటింపన్. 79

చ. తెఱవకువల్లభుండు పరదేశముపోయినవన్నెమాని తా
నఱితికి నల్లబూసలును నచ్చుతబొట్టును మట్టె వన్నెగా
గుఱుమణుగై నపుట్టమును గూడఁగదువ్వని మైలకొప్పునై
మఱువడియింటిలోనఁబతిసమాగమనంబమరింపుటొప్పగన్. 80

సీ. వనితకునిష్టదైవము జీవితేశుండు
భామకు ముంగొంగు పసిడిభర్త
సుదతికినడలేని చుట్టంబు పెనిమిటి
తరుణికిఁ బ్రాణమిత్రంబు ధవుఁడు
వనజలోచనకుఁ బెట్టనికోట దయితుండు
నాతికి నఖిలార్థదాత ప్రియుఁడు
కాంతకు మానరక్షకుఁడింటియాతండు
సతికి నాఱడిలేని హితుఁడు వరుఁడు

గీ. కంబుకంఠికి నిత్యశృంగారవిభవ
వల్లికకునాలవాలంబు వల్లభుండు
పల్లవోష్ఠికి సౌభాగ్యభాగ్యలక్ష్మి
గణనయొనరింపనేల యేడ్గడయుమగఁడు. 81

సీ. అత్తమామలకు నీయపనేమి వెట్టుచుఁ
గనుసన్నఁ జేయుమీ పనులెఱింగి
ప్రాణమిత్రములుగా భావించియే ప్రొద్దు
సవరింపుమీ ప్రేమ సవతులందు
భర్తయొక్కొకవేళ బహుమానమొనరింపఁ
గదియరానీకుమీ గర్వరేఖ
పతిచిత్తమెఱింగి తత్పరిజనంబులమీఁదఁ
జేయుమీ మిగుల దాక్షిణ్యగరిమ

గీ. కలకనొందకు మీధవుఁడలిగినపుడు
పలుకులనుజేర నీకుమాపరుసదనము
వీనివెలిగాఁగఁ దిరుఁగునే వెలఁదియైనఁ
గులమునకు నాధియగుఁజుమీ కూఁతుఁగుఱ్ఱ. 82

శ్రీకృష్ణజన్మఖండము.

బ్రహ్మకైవర్తము.

గోపీనాథప్రణీతము.

చ. అతివకువల్లభుండె గతియంచిత దైవము స్వర్గమోక్షముల్
వ్రతముగురుండుబంధుఁడుజపంబుతపంబుమఖంబుసర్వముల్
బతికిసమానమైన ప్రియబాంధవుఁ డన్యుఁడులేఁడు గావునన్
బతినెడబాసియున్నయెడ భామకునించుక శోభగల్గునే? 83

గీ. దేవ! సాధ్వికి వల్లభుసేవ సర్వ
ధర్మములలోన నుత్తమధర్మమండ్రు
సంతతంబును బతిసేవసలుపనట్టి
సతికి సర్వంబు మిగుల నిష్ఫలముగాదె. 84

చ. వ్రతబహుతీర్థసేవ సజపద్విజభోజన భూప్రదక్షిణ
శ్రుతిపఠనాగ్నిహోమమఖ షోడశదాన సురప్రపూజనా
ద్యతులమహాతపోమహిమలన్నియు వల్లభుసేవసేయు స
య్యతివకుఁగల్గుసత్ఫలమునందుశతాంశముబోలదెన్నఁగన్. 85

క. కాంతునికన్నను బ్రాణము
కాంతునికన్నను బ్రియుండు గణుతింపంగాఁ
గాంతునికన్నను బంధుఁడు
కాంతామణికుర్వి లేడు కంజాతభవా. 86

క. వ్రతమును దపమును జపమును
జతురత దానంబు తీర్థసంసేవసమం
చితసత్యము సురపూజయు
బతిసేవయె సతికి ధాత్రిపరికింపంగన్. 87

క. పతిసర్వవేదమయుఁడును
పతిసర్వసుపర్వమయుఁడుఁ బతిపుణ్యమయుం
డతివలకు నెందుఁజూచిన
బతినాకౌద్విష్ణుమయుఁడు పరమార్థమిలన్. 88

క. వల్లభునిచరణతీర్థం
బుల్లమురంజిల్లఁగాఁదు దుచ్ఛిష్టంబు
న్నెల్లనభుజించు భామిని
నల్లనదర్శింపఁగోరు నమరగణంబుల్. 89

క. పతిపాదభజనమిహపర
వితత సుఖప్రదము పుణ్యవృద్ధికరముగుఁ
బతిపాదసేవసేయని
పతివ్రతలజీవనంబు వ్యర్థముధాత్రిన్. 90

క. పతిసహితయైన యువతికిఁ
జతురతదొరకొను సమస్త సౌభాగ్యంబుల్
పతివిచ్ఛేదముకన్నను
సతికిన్మరణంబుమేలు సరసిజనేత్రా. 91

చ. వ్రతముతపంబునిర్జరసపర్యయు సర్వముమాని యత్నతన్
బతిచరణాబ్జసేవనముఁ బ్రస్తుతియుఁ బరితోషణంబు సం
తతమొనరింపఁగావలయు నాథునియానతిలేక యన్యదే
వతలభజింపఁగాఁదగదు వల్లవశేఖర! సాధ్వికెప్పుడున్. 92

చ. సురుచిరపీఠిపై నునుచి సొంపుగఫాలమునందుఁ జందనం
బరుదుగదిద్ది దేహమున నంచితభంగిసలందిమాల్యముల్
గులుతుగకంఠమందునిడి గోర్కెసుధోపమ భోగవస్తువుల్
కరమరుదారగానొసఁగి కాంతునిపూజయొనర్పఁగాఁదగున్. 93

గోపీనాథరామాయణము.

చ. అతివలకింపునందభిమతార్థకరుండు విభుండు తన్మనో
గతినతియుక్తిచేగనియ కల్మషభక్తిసదామనంబులో
సతడెగురుండు దైవమఖిలార్థదుఁడంచు దలంచుచుఁ సము
స్నతమతిగొల్చియుండుట సనాతనధర్మములాడువారికిన్. 94

క. జనకుడు జననియు సఖియును
దనయుండును దనకుగారు తథ్యము ధరలో
వినుము సతికిందునందును
ఘనుఁడగుపతియొకఁడె పరమగతి దలపోయన్. 95

ఆ. వినుము తంత్రిలేని వీణమ్రోయ దురధాం
గములులేని రథము గదలలేదు
సుతులు నూర్వురున్న బతిభక్తిలేని తో
య్యలిసుఖింపఁజాల దవనియందు. 96

క. ధనవంతుడైనను ని
ర్ధనుఁడైనను శీలవృత్తరహితుండైనన్
ఘనకామవృత్తుడైనన్
వనితకుగతిపతియెసుమ్మి వారిజనేత్రా. 97

గీ. సతికిఁ బతికంటె వేఱొకగతియులేదు
పతికి సతికంటె నొండొకఫలములేదు
తరుణి! యిరుపురుపుష్పంబుతావుకరణి
నింపుసొంపార నేకీభవింపవలయు. 98

రాజశేఖరచరిత్రము.

మాదయగారి మల్లన్న కవికృతం.

క. మూసినముత్యమవైకను
వాసియు వన్నెయునుగలిగి వరుఁడౌననఁగా
నీసకలబంధుకోటికిఁ
బూసలలోదారమగుచుఁ బొనఁగ మెలఁగుమీ. 99

క. నీవేమియుఁ బతివేఁడకు
దావేడుకవిభుఁడొసంగఁ దగదనకునిను౯
రావింపఁదడవుసేయకు
రావింపమినటకుఁజేర రాకులతాంగీ. 100

క. మగఁడెవ్వరిఁ దెగఁజూచు౯
మగఁడెవ్వరిఁబ్రోచునట్టి మాడ్కినసతికి౯
దగునడవ దేవుఁడనఁగా
మగఁడనఁగావేఱుగలదె మదగజగమనా. 101

బమ్మెరపోతరాజకృతభాగవతం.

సీ. నిలయమువాటించి నిర్మలదేహియై
శృంగారమేపార్చఁ జేయవలయు
సత్యప్రియాలాపచతురయై ప్రాణేశు
చిత్తంబుప్రేమ రంజింపవలయు

దాక్షిణ్యసంతోష ధర్మమేధాదుల
దైవతమనిప్రియుఁ దలఁపవలయు
నాథుఁడేపద్ధతి నడచునాపద్ధతి
నడచి సద్బంధుల నడపవలయు
ఆ. మార్దవమునఁ బతికి మజ్జన భోజన
శయన పానరతులు జరపవలయు
విభుఁడు పతితుఁడైన వెలఁది పాతివ్రత్య
మహిమఁ బుణ్యుఁజేసి మనుపవలయు. 102
క. ఉపవాసంబులు వ్రతములు
దపములువేయేల? భర్తదైవతమని ని
ష్కపటతఁగొల్చిన సాధ్వికి
నృపవర! దుర్లభములేదు నిఖిలజగములన్. 103
క. తరుణిదనప్రాణవల్లభు
హరిభావముగాభజించి యతఁడునుదానున్
సిరికైవడివర్తించును
హరిలోకమునందు సంతతానందమునన్. 104

ముక్కుతిమ్మనకృత పారిజాతాపహరణము.

క. పతిప్రాణసదృశ బంధువు
పతిదైవంబేసుగడయుఁ బతిసతులకు న
ప్పతియకడుమేరదప్పిన
గతి కులకాంతలకువేఱుగలదే చెవుమా. 105

పింగళి సూరనామాత్యకృత కళాపూర్ణోదయము.

సీ. మఱచితప్పియు నన్యమహిమ విమర్శింప
జూడవీవన్యుని సొబగువేడ్కఁ
బతిభక్తియెందుఁగీడ్పడ నీవువేఁడుదు
తత్ప్రీతియే దైవతంబుగనిన
నధిపుఁడుహర్షింప హర్షింతు చింతింపఁ
జింతింతు చిక్కినఁ జిక్కుదెపుడు
గడుఁజనవిచ్చినన్ గర్వింపనీక యుం
డిన భేదమొందవు డెందమునను
ఆ. నింతుఁగడవరీతి నుండుదెపుడును గం
భీరతకుఁ గలంగిచేరనీక
పతిప్రవాసవేళఁ బాటించికొనవు నె
మ్మేన గరగరికలు మెఱుఁగుఁబోఁడి. 106

చ. వరునకునెద్దియింపది సువర్తనగాఁగఁ దదప్రియంబ స
చ్చరితముగాఁగ నెన్నుదుని సర్గమునాకిదిమానరాద యీ
శ్వరుఁడును వేదమున్ గురుఁడుసర్వముభర్తయ యేఁదదాజ్ఞను
స్థిరమతిఁజేయుచున్ విధినిషేధములెవ్వియుఁగైకొనందుదిన్ 107
ఆ. అత్తమామలన్న నాచార్యుఁడన్న స
ద్ధర్మమన్న నిష్టదైవమన్న
నీకుఁ బతియెసుమ్ము నెయ్యంపుఁగూతుర
యిది మహోపదేశ మెఱిఁగికొనుము. 108

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

టిప్పణి.

1. ఉనికి=ఉండుట, తద్దు=అత్యంతము, ఏడుగడ=రక్షకుఁడు (తల్లి, తండ్రి, పతి, దాత, విద్య, గురువు, దైవము) సప్తవిధములైన దిక్కులు అనగా రక్షకులు.

2. ఎలనాగ=యౌవనముగల ఆఁడుది, తూలు=చలించు, సంభ్రమము=వేగిరపాటు, ఉత్సాహము, పాద్యము=పాదములకొఱకైన జలము, మజ్జనము=స్నానము, ఒనర్చు=చేయు, రుచిరము=రుచిగల, చెచ్చెర=శీఘ్రముగ.

3. ధర్మువు=వేదోక్తవిధి.

4. మగువ=స్త్రీ, బేలతనంబు=మూఢత్వము, పొలియు=చెడును, పొలఁతుక=ఆఁడుది, మన్కి=వసించుట, అహి=పాము, పొత్తు=స్నేహము.

5. చందము=విధము, మూక=మూఁక, మొగి=ముందుగా, దురితము=పాపము, ఇంతి=స్త్రీ.

6. అనువర్తిని=అనుసరించునది.

7. అలుగు=కోపముచేయు, మదము=గర్వము, ప్రమాదము=ఏమఱుపాటు, అమరుఁడు=వేలుపు, సంప్రయోగము=చక్కగానమవుట, పనుపు=పంపు.

8. నియతము=నియమముగలది, రిత్త=ఊరక, శోధనము=శుద్ధిచేయుట, ఇమ్ముగ=యుక్తముగ.

9. కలహము=జగడము, ఎలయు=ప్రవేశించు, పెలుచన=గట్టిగా.

10. దీప్తము=ప్రకాశమానమయినది, ప్రతతి=సమూహము, ఆగమము=వచ్చుట, కాంక్షించు=కోరు.

11. మాడ్కి=విధము, జీవిక=బ్రతుకుతెరువు, విప్రుఁడు=బ్రాహ్మణుఁడు, అతిథి=ధర్మార్థము ఇంటికివచ్చిన యాచకుఁడు, ఉత్తమము—శ్రేష్ఠము, తాలిమి=క్షమ; ఓర్పు.

12. ఆఁచికొను=అపహరించుకొను, చపలాక్షి=చంచలముఁగల కన్నులుగలది అనగా స్త్రీ, ఊర్జితము=దృఢము, సుశీలము=మంచిస్వభావము, అన్వితము=కూడుకొనినది.

13. కలభాషిణి=మధురముగా మాట్లాడునది, విశ్రుతము=మిక్కిలి ప్రసిద్ధికెక్కినది, తెఱఁగు=విధము, అరయు=విచారించు.

14. కరము=అత్యంతము; మిక్కిలి, సంతతము=ఎల్లప్పుడు, శుభము=మంగళము, ఒదవు=కలుగు.

15. సమ్యగ్భావము=మంచిభావము, వెరవు—ఉపాయము, మరగు=ఆశపడు.

16. చెన్ను=అందము, అభ్యంతరము=ఇంటిలోని భాగము, కరణము=పనిముట్టు.

17. తివురు=కోరు, కువలయము=కలువ, నెపము=కారణము; తప్పు, విసము=ద్వేషము.

18. అనుంగులు=ఇష్టులు, సత్కృతము=సమ్మానము, ఉత్థితము=లేచినది, తదీయ=తత్సంబంధమైనది.

19. దూష్యము=నిందింప దగినది, దుష్కరము=చేయఁగూడనిది.

20. చెలిమి=స్నేహము, దుర్విలసితము=చెడునడవడిక, తరుణి=యౌవనముగలయాఁడుది.

21. ఒడయఁడు=మగఁడు; స్వామి, మాతులుఁడు=మేనమామ, మహిత=యోగ్యమైనది.

22. చవి=రుచి, కై సేయు=అలంకరించు, ఎలమి=ప్రేమ; సంతోషము.

23. తలఁపించు=భావించు, పోరితము=కలహము, తగవు=తగినది.

24. సవతాలు=సవతి, అనురూపము=తగినది.

25. నికాయము=ప్రోగు.

26. ఆత్మజుఁడు=కొమారుఁడు, కొంకు=వెనుదీయు, చెట్ట=కీడు, ప్రమద=యౌవనస్త్రీ.

27. ఒప్పనివాఁడు=చెడ్డనడతగలవాఁడు, పాటించు=ఆదరించు; ప్రవర్తించు.

28. ఒప్పిదము=అలంకారము.

29. పరాయణము=ప్రాపు, అఖిలము=సమస్తము.

30. అసురి=రాక్షసి, తత్పరత్వము=దేనియందేనియాసక్తి, క్రౌర్యము=క్రూరభావము, పొలియించు=చంపు, ఈర్ష్య=ఓర్వలేనితనము, క్రోధన=కోపముగలది, సయికము=సూక్ష్మత్వము.

31. ఎఱుక = తెలివి.

32. నితంబిని=గొప్పపిఱుదులుగల ఆఁడుది.

33. అపత్యము=సంతానము.

36. జలరుహము=తామర, రాజీవము=తామర.

37. అభ్యంగనము=తలంటు, ఉచ్ఛిష్టము=తినఁగా మిగిలినది.

38. మందెమేలము=అధికప్రసంగము, ముదలవెట్టు=ఆజ్ఞాపించు, కులట=అంకుటాలు, మానిని=మానముగలఆఁడుది

39. ప్రతిభ=కాంతి.

40. తలయంపి=తలగడ, ఎడలించు=తొలఁగించు.

42. భూజము=వృక్షము, సితపద్మము=తెల్లతామర, నిదానము=ఆదికారణము, పసిఁడి=బంగారు; ధనము, అంబుజాస్య=కమలమువంటి ముఖముగలది.

43. కినుక=కోపము, నిరంతరము=ఎల్లప్పుడు.

44. సారిది=వరుస; క్రమము, అరితి=ప్రేమ.

45. రాజసము=గర్వము, ఈక్షణము=కన్ను; చూపు

46. ధవుఁడు=పెనిమిటి, గరిమ=గొప్పతనము.

47. తరళము=చలించునది, కావరము=క్రొవ్వు; మదము, ధిక్కరించు=తిరస్కరించు, కల్మషము=పాపము, ధాత్రీవరుఁడు=రాజు.

48. ప్రోషితుఁడు=దేశాంతరగతుఁడు, ఈగి=ఈవి; ఇచ్చుట, సవిత=సూర్యుఁడు.

49. కజ్జలము=కాటుక, కూర్పాసము=రవికె, కబరి=కొప్పు, ససి=ఆరోగ్యము, నాళీకము=తామర.

50. రజకి=చాకలది, ఉదక్య=రజస్వల, శ్రమణ=సన్యాసి, ఛెడిప=బంకుటాలు, పోరామి=స్నేహము.

51. ఉడిగము=పరిచర్య, ఓగిరము=అన్నము, కుత్స=నింద, ప్రబోధము=మేలుకోలు, అనుష్ఠానము=ఆచారము; నడవడి, తడుపు=చిన్నవస్త్రము, సన్నెకల్లు=నూరికొనుఱాయి, జక్కి=తిరుగలి.

52. ప్రాగల్భ్యము=ప్రౌఢిమ.

53. ఈలువు=పాతివ్రత్యము; మానము, ఆలము=ఉపేక్ష.

54. సంతాపించు=మిక్కిలితపించు.

55. కోటరము=చెట్టుతొఱ్ఱ, మొఱఁగు=వంచించు, సూకరము=పంది, దుర్భగ=ద్వేషింపఁదగినది, భవము=పుట్టుక.

56. దూపిలు=పరితపించు; దప్పిగొను.

58. ఔర్వశిఖి=బడబాగ్ని, అర్కుఁడు=సూర్యుఁడు.

60. గోత్రోదయము=కులముయొక్క అభివృద్ధి, దేవర=వేలుపు, తుష్టి=తనివి; సంతోషము, వాత్సల్యము=ప్రేమ, తలోదరి=(తల+ఉదరి) పలుచని కడుపుగలది అనగా సన్ననినడుముగలది, తథ్యంబు=నిజము.

61. భవనదైవతము=ఇలువేల్పు, పాటించి=శ్రద్ధతో, కూడిమాడి=కలసిమెలసి, భక్తివిశ్వాస సౌహార్దపరత, బ్రాహ్మణులందుభక్తి=(పూజింపదగినవారనిభావము) గురులందు

విశ్వాసము=అనగా వారిమాటయందు నమ్మకము, బంధులందు సౌహార్దము=అనగా చెలిమి ప్రధానముగా గలిగియుండుట, నెరపు=నిర్వహింపుము, భవ్య=మంగళమైన, ఆచారము=నడత, పరమ=శ్రేష్ఠమయిన, పుణ్యా=సుకృతమైన, ధర్మము=వ్రతము, తల్లికాన=నాతల్లి (ప్రేమావేశముచే తల్లియనుట) కాన=తెనుగుసంబోధంబున అనుప్రయుక్తమగుశబ్దము.

62. మన్నన=ప్రియము; విశ్వాసము, నెయ్యుడు=స్నేహితుఁడు.

66. ధన్య=పుణ్యవతి, విలసిల్లు=ప్రకాశించు.

67. నుత్యము=స్తోత్రము చేయఁదగినది, శమము=శాంతి, కులపాలిక=కులసతి.

68. కమనీయము=మనోహరము, సూనృతోర్జితుఁడు=దృఢసత్యముగలవాఁడు, వరేణ్యుఁడు=ముఖ్యుఁడు.

69. సత్ప్రిణుతి=మిక్కిలిపొగడఁబడినది, పరిణతము=పరిపాకముఁబొందినది.

71. భంగి=విధము.

72. తెరువు=మార్గము, సమారాధనము=పూజ.

73. ఉదరు=చలించు, వర్తనము=నడవడి.

74 బిసరుహము=పద్మము.

75. పాటి=న్యాయము, త్రస్తరి=పరిహాసము, సంసర్గము=చేరిక, మగనాలు=పతిపత్ని.

76. భద్రము=శుభకరము.

78. మట్టగించు=తగ్గించు.

79. ఘటిల్లు=కలుగు.

80. తెఱవ=ఆఁడుది, అఱుత=కంఠమందు.

81. ఆఱడి=నింద; అపవాదము, కంబుకంఠి=శంఖమువంటి మెడగలది, వల్లిక=తీఁగ, ఆలవాలము=పాదు, పల్లవోష్ఠి=చిగురులవంటి పెదవిగలది.

82. పరుసదనము=కఠినము, కూఁతుఁగుఱ్ఱ=చిన్నకూతుర (ప్రేమచే చెప్పునది).

83. అంచితము=పూజింపఁబడినది, మఖంబు=యజ్ఞము.

84. నిష్ఫలము=వ్యర్థము.

86. కంజాతభవుఁడు=బ్రహ్మ.

87. సురపూజ=దేవపూజ,పరికింపఁగ=విచారించగా

88. సుపర్వుఁడు=వేలుపు.

89. చరణము=పాదము, రంజిల్లు=అనురాగము పొందు, భామిని=ఆఁడుది.

90. వితతము=విరివి చేయఁబడినది, సుఖప్రదము=సుఖమిచ్చునది.

91. దొరకొను=లభించు, విచ్ఛేదము=ఎడఁబాటు.

92. నిర్జరసపర్య=దేవపూజ.

93. సురుచిర=ఒప్పిదమైన, కరము=అత్యంతము.

94. అతివ=స్త్రీ, అభిమతార్థకరుండు=సమ్మతమైన కోరికల నెరవేర్చువాఁడు, అఖిలార్థదుఁడు=సమస్తమునిచ్చువాఁడు, సనాతనధర్మము=శాశ్వతమైనధర్మము.

96. పరమగతి=ఉత్కృష్టమైన ఆధారము, తలపోయగా=ఆలోచించగా.

97. శీలవృత్తరహితుండు=మంచినడవడిలేనివాఁడు.

98. తావి=పరిమళము, కరణి=వలె, ఏకీభవించు=ఒక్కటియగు.

99. వాసి=ప్రసిద్ధి, వన్నె=అందము; కాంతి

100. తడవు=ఆలస్యము, లతాంగీ=లేఁతతీఁగవంటి ఆఁడుది.

101. మదగజగమనా=ఏనుఁగువంటి నడకగలదానా.

102. నిలయము=ఇల్లు, మార్దవము=మృదుత్వము, పతితుఁడు=పడినవాఁడు; పదవిచెడినవాఁడు, మనుచు=బ్రతికించు.

103. నిఖలము=సర్వము, కొలుచు=సేవించు.

106. మహిమ=ఐశ్వర్యము, సొబగు=సౌందర్యము, కీడ్పడు=తక్కువపడు, డెందము=హృదయము, గరగరిక=అందము, మెఱుఁగుఁబోఁడి=మెఱుపువలెమనోజ్ఞురాలగు ఆఁడుది.

107. నిసర్గము=స్వభావము, విధినిషేధము=శాస్త్రసమ్మతముకానిది.

108. నెయ్యము=ప్రేమ.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ